

# చేయూత

## ఖండవల్లి సాంబశివరావు

“ధర్మారావు సహృదయుడే... పరోపకారే... ఎంతో ఉన్నత పదవిలో ఉన్నా నిగర్వే... బీద సాదలంటే దయాంతఃకరణ కలవాడే... నేనంటే ఆరోప్రాణమే... చిన్ననాటి స్నేహం ఎంత సుహత్తరమైంది! వాణ్ణిచూసి ఎన్నో సంవత్సరాలయింది...చాలా కాలం అయి ఉత్తరం ముక్క అయినా వ్రాయలేదు!...ఉద్యోగ నిర్వహణలో కుడితిలో పడ్డ ఎలుకలా కొట్టుకచస్తున్నా!! ఏం చేయడం?!...” అనుకుంటూ ధర్మారావు బంగళా కేసి నడుస్తున్నాడు సూటు కేసుతో రామదాసు.

ధర్మారావు భార్య లోపాముద్ర మనసులో చప్పున మెరిసింది.

“ఆవిడ కూడా మంచిదే... పెద్దింటి పిల్ల...కొంచెం గర్విష్ఠి... వేషభాషల్లో టెక్కు, దర్పం బ్రహ్మాండంగా ప్రదర్శించేది... పెద్ద ఆఫీసర్ భార్యనని అహంకారం కూడా ఉండేది... ఆ మాత్రం ఈ మాత్రం వాళ్ళు ఆమె దృష్టిలో అల్పులే... ఎవరిలోనూ అంత తేలిగ్గా మాటాడి ఎరుగదు...ఆమె పూర్వం వలె ఉందా? మారిందా?...

స్వభావోదురతిక్రమః!...మారడం కష్టం!!! ఆమె స్వభావం ఎలా ఉన్నా మనవాడు అతి సౌమ్యుడు...” అనుకుంటూ బంగళా గుమ్మం దగ్గరకు వచ్చేసాడు.

తలుపుతోసుకొని లోన అడుగు పెట్టాడో లేదో పెద్దపులిలా ఆల్సేషను కుక్క మీద పడింది. ముందు కాళ్ళతో రామదాసు భుజాలను అదిమి పట్టి అరుస్తోంది.

రామదాసు భయభ్రాంతుడై పెద్ద అరుపు అరచేడు లోపల్నించి జవాను రివ్వున వచ్చి “టైగర్... టైగర్...” అని పిలచేడు ఆ కుక్కను.

అది రామదాసుని వదలింది.

“ఎవరండి సార్ మీరు?... ఎవరు కావాలి?” జవాను అడిగేడు ఊపిరి కాస్త పీల్చుకొని “ధర్మారావు ఉన్నాడా” అన్నాడు అంతలో ధర్మారావు వచ్చి “హల్లో దాస్”!...” అంటూ రామదాసు కౌగలించుకొన్నాడు.

రామదాసు బ్రహ్మానంద భరితుడయ్యేడు.

స్నేహితుణ్ణి లోపలకు తీసుకెళ్ళి కూర్చో పెట్టి కుశల ప్రశ్నలు వేశాడు. రామదాసు కూడా అతన్ని కుశల ప్రశ్నలు అడిగేడు.

ఇంతలో నాయర్ ట్రేతో కాఫీ తెచ్చాడు.

ఇద్దరూ చెరో కప్పుతీసుకుని త్రాగేరు.

ధర్మారావు సిగిరెట్ తీసి స్నేహితునికి అందివ్వబోయాడు.

“థాంక్యురా...నేను సిగరెట్టు మానేసాను...” అన్నాడు రామదాసు.

ధర్మారావు లైటర్‌తో సిగరెట్టు ముట్టించుకొని రెండు దమ్ములు లాగి “అదెప్పట్నుంచి” అన్నాడు.

“ఆమధ్యని ఆరోగ్యం పాడయింది. డాక్టరు సిగిరెట్ తాగొద్దన్నాడు... తాగితే చస్తానన్నాడు...చస్తే పిల్లల గతి ఏమవుతుందని భయపడి మానేస్నా బ్రదర్...”

“చాలా బుద్ధిమంతుడివిరా...” అన్నాడు ధర్మారావు.

ఇంతలో గదంతా వెలుగుతో నిండినట్లయింది. గుప్పున పరిమళ భరితమైంది.

“ఏవిటిది” అని రామదాసు అనుకుంటుండగా ఎదురుగా లోపాముద్ర ప్రత్యక్షమయింది.

“నమస్కారం అమ్మా...” అన్నాడు రెండు చేతులు జోడించి.

“నమస్కారం నమస్కారం... ఎప్పుడొచ్చారు?” అన్నది మందస్మితం చేస్తూ.

“ఇప్పుడేనమ్మా...కులాసాగా వున్నారా?”

ఆమె ఉన్నానన్నట్లుగా కొంచెం తల ఆడించింది.

“ఆవిడకేంరా?...బ్రహ్మాండంగా ఉంది...కనపడవే!” అన్నాడు ధర్మారావు నవ్వుతూ.

“మీరు మాత్రం బ్రహ్మాండంగా లేరా?! ఏంసార్? మీరు చెప్పండి...”అన్నది.

“ఇద్దరూ ఒకరికొకరు తీసిపోని బ్రహ్మాండంగా ఉన్నారు...”అన్నాడు రామదాసు.

ముగ్గురూ నవ్వుకున్నారు.

“నేను ఎయిరోడ్రోంకి పోతున్నా...” అన్నది లోపాముద్ర “దేనికి?”

“సుబ్బలక్ష్మి వస్తోందిగా... రిసీవు చేసుకొందుకు వెళుతున్నా...”

“రైటో... కారు తీసుకు వెళుతున్నావుగా...”

“తీసుకెళుతున్నా” అనేసి వెళ్ళిపోయింది.

“మా ఆవిడ సిటీ లేడీస్ క్లబ్ ప్రెసిడెంటు ...రోజూ ఏదో కార్యక్రమం...ఏదో ఫంక్షన్...ఊపిరాడక అలా తిరుగుతూ ఉంటుంది పాపం...” అన్నాడు ధర్మారావు.

కొంత సేపు ఇద్దరూ ఏవేవో కబుర్లు చెప్పుకున్నారు.

తర్వాత “ఏవిటలా దిగేశావ్”? అన్నాడు ధర్మారావు.

“ఏం ఉంది? ఆడ పిల్లల తండ్రిని కదరా!”

“మగ పిల్లల తండ్రిని కాదా?...”

“ఇద్దరి తండ్రినీరా...ప్లస్సులు రెండు మైనస్సులు మూడూ...”

“మైనస్సులే ఎక్కువ!”

“అవున్నా...మావన్నీ మైనస్సు బ్రతుకులేరా బ్రదర్... ఇద్దరు ఆడపిల్లలు పెళ్ళికి ఎదిగి కూచున్నారు...

పెండ్లి కొడుకులు వలవేసి గాలించినా దొరకలేదురా...ఒకటో అరో దొరికినా తప్పించుకుపోతున్నాయి... “ఆడపిల్లల పెళ్ళి పెద్ద ప్రోబ్లెం అయి కూచుందిరా...”

“మెల్లగా అంటావేం! ప్రాణాలు పోతున్నాయి అనుకో...ఎంత ప్రయత్నించినా ఒకటీ కుదరలేదు. పెద్ద పిల్ల అప్సరసలా ఉంటుంది. బి.ఏ.ప్యాసయింది. బి.యిడి.అయింది. వీణలో డిప్లమో సంపాదించింది. అల్లిక కుట్లూ వచ్చు.వంటా వార్పు వచ్చు... ఎన్ని వచ్చినా పెళ్ళి కొడుకు మాత్రం రాలేదురా...

ప్రతీ వాడు వేలకొలది కట్నాలు ఇవ్వాలంటున్నారు.

‘పిల్ల ఉద్యోగం చేస్తోందా’ అని కూడా అడుగుతున్నారు.

ఉద్యోగాలు ఎక్కడ తేవడం? కట్నాలు ఎక్కడ తేవడం?...”

“రెవిన్యూ డిపార్టు మెంటులో పని చేస్తున్న నువ్వు కట్నం ఇవ్వడం ఎలా అంటే పెళ్ళి కొడుకులు నమ్ముతారా?”

“లోకం అలాగే అనుకొంటోందిరా నాయనా!... నేను సెంట్‌పర్‌సెంటు హోనెస్టు ఫెలోనని వాళ్ళకు తెలియదు... నా సంగతి నీకు తెలుసు కదా! ఆర్.డి.వో. ఎప్పుడో అవవలసిన వాణ్ణి... కనీసం తాసిల్దారు గిరీ అయినా రావలిసింది...అదీ లేదు...చచ్చు డెప్టీ తాసిల్దారుగా నా జూనియర్ల క్రింద పని చేసి ఏడుస్తున్నా — ఏంచేత? నీతి నిజాయితీ లను నమ్ముకోవడం చేత! అహో రాత్రులు నా బొందో అని కష్టపడి పనిచేయడం చేత!! పని ఒకడిది ప్రమోషను మరియొకడిది...రూల్సు అన్నం పెట్టవని మిత్రులు హితబోధ చేసారు...దీపం ఉండగానే ఇల్లు చక్క పెట్టుకోమని చుట్టాలు చెప్పారు...దొరికిన గడ్డి గాదరా తినేస్తు మూడుపువ్వులూ ఆరు కాయలుగా, హాయిగా జీవితాలు గడుపుతూన్న తోటి ఉద్యోగుల్ని చూపిస్తూ నా అర్ధాంగి ఎంతో గోలెత్తింది...లంచం అంటే ఒళ్ళు మంట నాకు...ఆడపిల్లల వాడినని, పిల్లల పెళ్ళిళ్ళకు, తర్వాత పురుళ్ళకు, బాలసార్లెకు పైసా అవసరం పడుతోందని, ప్రిన్సిపుల్సు అంటూ జపం చేస్తే చాలా చాలా బాధలు పడి దుర్భర జీవితం గడపవలసి వస్తుందని పన్లు చేయించుకుందుకో వచ్చిన పార్టీలు చిలక్కి చెప్పినట్టు చెప్పారు. అయినా నేను మడికట్టుకునే ఉండిపోయాను. క్రింద తాబేదార్లు బూతులు తిట్టడం, పై ఆఫీసర్లు యథాశక్తిగా జెల్లలు కొట్టడం చేశారు. అందరూ కలసి ఉత్త అసమర్థుడని, టాంటాం చేసారు... తినడం, తినిపించడం—మేయడం,మేపడం—చేతకాని దద్దమ్మనని డిపార్టుమెంటులో చక్రాంకితాలు

ధర్మారావు చిరునవ్వు నవ్వి ఒక క్షణం ఏమీ మాట్లాడలేదు. రామదాసు గుండెలు ఎందుకో కొట్టుకుంటున్నాయి. ఎవర్నీ ఏదీ ఎప్పుడూ నోరు విప్పి అడగని ఈ రామదాసు — ఎవరైనా ఏదైనా ఎప్పుడైనా అడక్కుండానే ఇచ్చినా వద్దని పరుగెత్తే ఈ రామదాసు ఇలా అడగడం చాలా ఆశ్చర్యంగా వుంది...!

వేసారు—నా జూనియర్సుకి ప్రమోషన్లు ఇచ్చేరు—నాకు ఛార్జిషీట్లు ఇచ్చేరు!... ఇదేనా ధర్మం? ఇదేనా న్యాయం? అని గోలెత్తేను... అది అరణ్య రోదనమే అయింది—నా భార్య చాలా ఏడ్చింది...ఎన్నో నోములు నోచింది...ఎన్నో వ్రతాలు చేసింది...ఏడుకొండల వాడికి దణ్ణం పెట్టింది.

అయ్యప్పకి నమస్కరించింది. అప్పన్న గుడికి వెళ్ళింది. అన్నవరం వెళ్ళింది...ఆవిడ భక్తికి మెచ్చేరు అందరూ. ఈ పిచ్చోణ్ణి ఇహ ఏమాత్రం చిత్రవధ చేయడం అధర్మం అన్యాయం అనుకొని ఏడాది క్రితం పందుల డెప్టీతాసీల్దారు గిరీ ఒకటి నా మొహాన పారేసారు పై ఆఫీసర్లు—''

ధర్మారావు నవ్వి ''మంచి పోస్టే ఇచ్చారు'' అన్నాడు.

''ఒరేయి నాయనా! నా చరిత్ర అంతా విను ఆఖరిని బాగా నవ్వుదువుగానిలే! మంచి పోస్టే అన్నావుగా!.. టేక్టులెస్ ఫెలోకి. పైరవీ చేయని ఫెలోకి తగ్గపోస్టేగా!!...నా హోనెస్టీ, నా నీతి జయించినందుకు నేను తెగపొంగి పోయేను. ఇటువంటి జీవితం గడిపిన నేను ఎంత సంపాదించి ఉంటానో ఎంతకట్నం ఇవ్వగలనో నువ్వే ఊహించు బ్రదర్..''

''ఊహించటానికి ఏంలేదు...వింటే చాలా బాధగా ఉందిరా''అన్నాడు ధర్మారావు.

''నువ్వేం బాధపడకు..నువ్వు కృష్ణుడంతటివాడవు. నేను కుచేలుణ్ణి..నాకో సహాయం చేసి పెట్టాలి''

''చెప్పు..నీ రెండో కొడుకు బోసుబాబు ఉన్నాడు కదూ!''

''ఉన్నాడు''

''వాడు ఏం చేస్తున్నాడు?''

''ఇంజనీరుగా ఉంటున్నాడు,''

''వాడికి పెళ్ళి అవలేదు కదూ?''

''లేదురా...ఏవిటీ ప్రశ్నోపనిషత్తు.''

''నేను చెబుతా...ఆబోసు బాబుకి నా పెద్దకూతుర్ని చేసుకోమని నన్ను ఈ కష్టపరంపర నుంచి రక్షించమని ప్రాధేయ పడుతున్నా... అయితే నీ అంతస్తుకి నా అంతస్తుకి ఎంతో తేడా ఉన్నది? ఈ నా కోరిక గొంతెమ్మ కోరికే! అడగటానికి సిగ్గు పడుతూనే అడుగుతున్నా! నీవునా ఆప్త మిత్రుడివి... నా కష్ట సుఖాలు నీకు అవగాహన అయినట్లు ఇతరులకు కావు... అంచేత పాల ముంచుతావో నీట ముంచుతావో నీకే వదిలి పెడుతున్నారా బ్రదర్...'' అనేసి కూచున్నాడు..

ధర్మారావు చిరునవ్వు నవ్వి ఒక్క క్షణం ఏమీ మాట్లాడలేదు.

రామదాసు గుండెలు ఎందుకో కొట్టుకొంటున్నాయి. ఎవర్నీ ఏదీ ఎప్పుడు నోరు విప్పి అడగని ఈ రామదాసు—ఎవరైనా ఏదయినా ఎప్పుడయినా అడక్కుండగానే ఇచ్చినా వద్దని పరుగెత్తే ఈ రామదాసు—ఇలా అడగడం ఆశ్చర్యంగానే ఉంది—

''చెప్పరా బ్రదర్, చెప్పు'' మొహమాటం పడకు'' అన్నాడు రామదాసు.

''మావాడు, ఆ మధ్య ఎవరో వచ్చి అడిగితే, పెళ్ళికి తొందరేమిటి అన్నాడు—మా ఆవిడ కూడా సుముఖత వ్యక్తం చేయలేదురా...వాళ్ళిద్దర్నీ 'సంప్రదించాలి...''

''సంప్రదించాలి... తప్పకుండా సంప్రదించాలి. వాళ్ళను సంప్రదించడం చాలా ముఖ్యం'' అన్నాడు రామదాసు అక్కడితో అది ఆగిపోయింది—

మధ్యాహ్నం భోజనాలు అయ్యేక భార్యను కదిపేడు పెళ్ళి గురించి ధర్మారావు.

''ఇందుకా వచ్చేడు ఈ నక్కడు!... ఈ దాసుగాడి స్టేటసు ఏవిటి?! మన స్టేటసు ఏవిటి?! ఎన్ని గుండెలు పెట్టుకొని ఈ సంబంధం అడగటానికి వచ్చేడు? నక్క ఎక్కడ నాగలోకం ఎక్కడ?!'' అంది ఆగ్రహావేశంతో లోపాముద్ర.

ఆమె అలా అంటుందని ధర్మారావుకు తెలుసు. భార్యను కోపం తెచ్చుకోవద్దని సముదాయించేడు.

''వాడు నా తిక్కెస్టు ఫ్రెండు... వాణ్ణి నక్క — కుక్క అనకు — మనిషికి అవసరమయిన మానవత్వం, హృదయ ఔన్నత్యం, నీతి నిజాయితీలు అపరిమితంగా వాడిలో ఉన్నాయి... ఆ సంపద ముందు, మన లక్షలు. కోట్లు కరెన్సీ ఎందుకూ పనికిరావు! ఈ స్టేటసుకు సింబల్సు ఈ డబ్బు ఈ హోదాయేగా! వాటికి విలువ ఉందా అని అడుగుతున్నా! ఇవాళ ఉంటాయి రేపు పోతాయి. పట్టుకు ప్రాకులాడినా లాభం లేదు.''మనిషికి హృదయం అవసరం. స్టేటస్ కాదు..''

''అలాగా... అయితే బిచ్చగాడితో వియ్యం పొందండి'' అని ఒక్క ఎగురు ఎగిరింది.


''ఆ బిచ్చగాడు సహృదయుడయితే వియ్యం పొందటానికి నేను ఎప్పుడూ వెనకాడను... పాపం, రామదాసు గొప్ప ఆర్థిక చిక్కుల్లో ఉన్నాడు. గంపెడు పిల్లలు అటువంటి వానికి సాయం చేయటం మనిషిగా మన కనీస ధర్మం... అందునా ఈ సంబంధం చేసుకుంటే బాగుంటుంది...''

''అయితే మీ ఇష్టప్రకారమే కానీయండి... నన్ను అడగటం దేనికి?''

''నిన్ను అడగందే, నీ అంగీకారం లేందే ఏవయినా చేసానా? మన జీవితంలో ఒక్కటయినా మంచి పని చేయాలి లోపాముద్రా.'' అన్నాడు ఆవేశంగా. భార్యా భర్తలు ఇద్దరూ చాలా సేపు ఘర్షణ పడ్డారు.

చివరకు ''మహాప్రభో! మీ ఇష్టం వచ్చినట్లే చేయండి. అబ్బాయిని అడగనవసరం లేదా?'' అన్నది.

అబ్బాయిని తప్పక అడుగుదాం. వాడు అమ్మాయిని చూసి ఇష్టపడితేనే పెళ్ళి చేద్దాం... పిల్ల నచ్చకపోతే పెళ్ళి చేయవద్దు. అబ్బాయిని పిలువు అడుగుదాం'' అన్నాడు ధర్మారావు.



Ramu

బోసుబాబు వచ్చేదు. విషయం అంతా చెప్పాడు ధర్మారావు.

బోసుబాబు విని ఊరుకున్నాడు. తండ్రి అతనికి నచ్చచెప్పేడు. చివరికి బోసుబాబు పిల్లని చూట్టానికి అంగీకరించాడు.

ఈ విషయం రామదాసుకి చెప్పి పిల్లని తీసుకు వచ్చి అబ్బాయికి చూప మన్నాడు. పిల్లని నచ్చేక మిగతా విషయాలు మాటాడుకోవచ్చన్నాడు.

రామదాసు సంతోషించి వెళ్ళిపోయాడు.

మంచిరోజు చూసుకొని కూతురు మాలతిని తీసుకు వచ్చాడు రామదాసు.

పిల్లని చూసేరు అందరూ.

ఒక పాట పాడమన్నారు. పాడింది మాలతి.

ఒకసారి వీణ వాయించ మన్నారు — వాయించింది మాలతి.

"అద్భుతం... అద్భుతం" అన్నాడు ధర్మారావు.

భర్త ఆనంద పారవశ్యాన్ని చూసి లోపాముద్ర లోలోన నవ్వుకొంది.

బోసుబాబు, అమ్మాయి మాలతితో రహస్య సమావేశం పది నిముషాలు జరిపి అమ్మాయి నచ్చినట్లు చెప్పాడు.

లోపాముద్రకూడా పెళ్ళికూతురు అందంగా, ఆరోగ్యంగా, ఆకర్షణీయంగా కనబడింది. ఫర్వాలేదను కొన్నది.

"పిల్ల నచ్చినట్లేనా?" ధర్మారావు భార్యని ప్రశ్నించాడు మెల్లగా ప్రక్క గదిలోకి తీసుకువెళ్ళి.

"నచ్చింది స్వామీ... నచ్చింది... కట్నం ఎంతిస్తానంటున్నాడు?" అన్నది.

ధర్మారావు నవ్వి "మహిళా మండలిలోనూ, లేడీసు క్లబ్బుల్లోనూ కట్న పిశాచాన్ని రూపుమాపాలంటూ లెక్చెర్లు దంచే లోపాముద్రేనా కట్నం కావాలంటోంది?... ఘోరం... ఘోరం.... షేమ్ షేమ్" అన్నాడు.

"ఇది మరీ బావుంది... ఏవిటీ కేకలు, కామెంట్లూ... కట్నం ఇయ్యమని నేను అడగలేదే! కట్నం ఇస్తానంటున్నాడా అనే సరికి మీరు రివాల్వరు పుచ్చుకున్నారే..."

"కట్నం అనేసరికి నాకు ఒళ్ళు మండిపోతుంది నీకు తెలుసుగా... మనకు డబ్బుంది. మేడలున్నాయి. కారుంది. స్కూటర్లు రెండున్నాయి. ఫ్రిజ్ లున్నాయి. గాడ్రెజ్ బీర్వాలున్నాయి. కలర్ టీవీ ఉంది. స్టీరియో ఉన్నది. ఈ నాగరిక ప్రపంచంలో ఏవి హంగులుంటే గొప్పవాళ్ళుంటారో ఆ హంగులన్నీ మనకి ఉన్నాయ్. లేని దొక్క సహృదయత ఏమో అనిపిస్తోంది".

ఆ మాటకు తోక త్రొక్కిన త్రాచులా లేచింది లోపాముద్ర.

"నేను హృదయం లేని బండరాయిని అనుకుంటున్నారా? నాకూ జాలి, దయాంతఃకరణ ఉన్నాయి." అందుకు బాధగా భార్యను మెల్లగా అనునయించి "నువ్వు మంచి దానివి కావని నేను అనలేదు.. బాధపడకు.. అత్తగారు లంచాలు ఐ మీన్ లాంఛనాలు ఏవయినా కావాలా?" అన్నాడు.

నాకు ఏ లంచాలు, లాంఛనాలు అవసరం లేదు... పెళ్ళి మాత్రం గ్రాండుగా చేయమనండి... నా ఫ్రెండ్సు చాలా మంది వస్తారు."

"ష్యూర్. గ్రాండెస్టుగా చేస్తాథు... నువ్వు నిజంగా అదృష్టవంతురాలివి లోపాముద్రా... అణగీ మణగీ ఉండే మంచి కోడలు దొరికింది... ఆ అమ్మాయి వచ్చేక హాయిగా క్లబ్బులోనే ఉండి పోవచ్చునువ్వు."

"సమయం దొరికినప్పుడల్లా ఇలా దెప్పుతూంటే నాకు చిర్రెత్తుకు వస్తుంది... ఆడవాళ్ళకి సమాన హక్కు లుండాలని, ఫ్రీడం ఉండాలని ఉపన్యాసాలు ఇవ్వటం తప్ప క్రియకు వచ్చే సరికి వంటిళ్ళల్లో భార్యలను బంధింప చూస్తారు మీ మగరాయుళ్ళు... మాది మొదటి నుంచీ హైసొసైటీ ఫేమిలీ అని మీకు తెలుసుగా. మానాన్న కలెక్టరు... మా తాత జడ్జీ, మా అన్న ఛీఫ్ ఇంజనీరు... నా తమ్ముడు పెద్ద బిజినెస్ మాగ్నేటు— దర్జాగా బ్రతకడం మొదటి నుంచీ మాకు అలవాటు — రేసులకు వెళతాం — క్లబ్బులకి వెళతాం — పేకాట ఆడతాం — టెన్నీసాడుతాం — ఇవేం తప్పా?..." అంది ఆవేశంతో లోపాముద్ర.

"తప్పనిగాని, ఒద్దు అనిగాని నేను ఎన్నడయినా అన్నానా? కోపం తెచ్చుకోకు— అన్నీ ఎంజాయి చెయ్యమనే అంటున్నాగా!... పెళ్ళి ముహూర్తం పెట్టించ మంటావా?..." ధర్మారావు ప్రశ్నించేడు.

"పెట్టించమనండి..." అన్నది లోపాముద్ర.

రామదాసుని పిలచి అమ్మాయి అందరికీ నచ్చిందన్నాడు. కట్న కానుకల ప్రసక్తే వద్దన్నాడు. పెళ్ళి ముహూర్తం త్వరలోనే పెట్టించి వ్రాయమన్నాడు... పెళ్ళి మాత్రం గ్రాండ్ గా చేయాలన్నాడు ధర్మారావు.

"దేవుడనే వాడు ఉంటే వాడే నీవురా బ్రదర్... ఇంతకన్నా నీకు కృతజ్ఞతలు చెప్పలేను. పెళ్ళిగ్రాండుగా చేస్తాను" అంటూ రెండు చేతులు జోడించి నమస్కరించాడు రామదాసు ఆనందపారవశ్యంతో...

"ఒరేయి! నా తరుపు వాళ్ళు నాలుగయిదువందలు వస్తారు. వాళ్ళందరికీ కాఫీలు గీఫీలు, భోజనాలు, భాజనాలు పెట్టి ఆదరించగలవా?" ధర్మారావు ప్రశ్న.

"బలేగా అడిగేవురా బ్రదర్... పెళ్ళి గ్రాండుగా చేస్తా... చూస్తావుగా" అనేసి కూతుర్ని తీసుకొని వెళ్ళి పోయాడు రామదాసు

* * *

అనుకున్న ముహూర్తానికి పెళ్లి గ్రాండుగా జరిగి పోతోంది. మైకు ల్లోంచి రికార్డు సంగీతం హోరెత్తి పోతోంది. ఇరు ప్రక్కలా గెలలతో ఉన్న అరటి చెట్లు నిలబడ్డాయి. మామిడి తోరణాలు అంతటా వేలాడుతున్నాయి. రంగురంగుల కాగితాలతో దీపాలతో పెళ్ళి వేదిక అలంకరింపబడి ఉంది. కార్లు, స్కూటర్లు, జీపులు అసంఖ్యాకంగా వస్తున్నాయి— వెళుతున్నాయి— సిల్కు చీరల గర గరలతో, సెంట్ల ఘుమఘుమలతో అది ఒక బ్రహ్మాండమయిన ఫేషన్ పేరేడులా ఉంది— సోఫాలు, కుర్చీలు నిండి పోయాయి. కెమెరా ఫ్లాషెస్ తెగమెరుస్తున్నాయి జనంలో. కూల్ డ్రింక్సు చకచక సప్లయి చేస్తున్నారు... పన్నీరు జల్లు తున్నారు... మంగళవాయిద్యాలు ఘోష మిన్ను ముడుతున్నది— పురోహితుడు మంత్రాలు ఝుణఝుణ లాడిస్తున్నాడు... 'మాంగల్యం తంతునామేన' అయి పోయింది.

సువర్ణాక్షతలు వధూవరులు' శిరస్సుపై జల్లు తున్నారు. ఇక్కడ పెళ్ళితంతు చివరి ఘట్టం చేరుకుంటోంది. అక్కడ డిన్నరు తతంగం జోరుగా జరిగి పోతోంది. వచ్చిన వారందరినీ సగౌరవంగా తీసుకు వెళ్ళి భోజనాలు పెడుతున్నారు.

మూడు స్వీట్సు — రెండు హాట్లు — వెజిటబుల్ పలావ్... పెరుగు పచ్చడి — ముద్ద కూరలు రెండు — వేపుడు ఒకటి — అప్పడాలు — సాంబారు — రసం — వైట్ రైస్ — గడ్డ పెరుగు — చక్రకేళీలు — నూర్జహాను సెంటెడ్ కిళ్ళీలు — అంతా భరద్వాజ విందు గ్రాండుగా ఉంది.


"ఒహోహో! ఆహోహ" అంటూ వెయ్యమంది లేచేరు అప్పటికే — లేచిన వారిలో కొంతమంది ముష్టి వాళ్ళు తత్సంబంధీకులు కూడా ఉన్నారు... ఎవరెవరో ఎవరూ గుర్తించ లేక పోతున్నారు" మరో వంద మంది తింటూ తింటూ ఉన్నారు.

ఇంకో రెండొంధలు పై చిలుకు కాచుక్కూచున్నారు! వండిన పదార్థాలు అయి పోయేయుట! అప్పుడే, అప్పుడే! ఇదేం ఘోరం, ఇదేం ఘోరం! పెద్దింటి పెళ్ళిళ్ళు???

నోరెత్తటానికి వీల్లేదు... దించడానికి వీల్లేదు...

ఎంత సేపు నుంచోటం? ఎప్పటికి కూచోటం?

భోజనం చేస్తున్న ఆ ముష్టోడిని తంతున్నాడు ఎవడో!



డబ్బు.

"ఎవరెవరికి డబ్బుకావాలో వాళ్ళంతా ఇలా రండహ" అంటూ మైకులోంచి వినిపించగానే అందరూ అక్కడికి చేరుకున్నారు.


"లక్షరూపాయలు కావాలనుకున్న వారంతా తలోరూపాయి ఈడబ్బాలో వెయ్యండి" మళ్ళీ అన్నాడు బండిలో అతను. అందరూ తలో రూపాయి వేశారు.

"ఈ డబ్బాలోంచి రూపాయి వేసినవాళ్ళంతా తలోకటి తీసుకువి యింటికిపోయి నెలతర్వాత రండహో" అంటూ లాటరీ టిక్కెట్ల డబ్బా ముందు పెట్టాడు.

—బి.సురేష్ కుమార్.

(తెర్లాం)

బాబోయ్ —MADHAV.





ఏమీ కాదు?

సంతానం లేని ఓ ధనవంతుడు చనిపోయాడు.

ఆయన శవం పక్కన కూర్చుని ఓ పెద్దమనిషి తెగ బాధ పడిపోతున్నాడు.

"నీకేమవుతాడయ్యా ఈయన? అంత బాధ పడిపోతున్నావ్!" అడిగాడింకో పెద్ద మనిషి.

"ఏమీ కాడండీ... అందుకే బాధ పడ్తున్నాను?"

—జూపిటర్.

డెప్టీ తాసిల్దారు కొట్టొద్దని అడ్డు కొన్నాడు. పాపం మంచి ముండాకొడుకే!

మన సంగతి ఏవిటి? మనకీ రెండు వడ్డిస్తారు ఏం కర్మ?

పోదామా? ఉందామా?

అడిగేద్దామా? మానేద్దామా.

ఈ వెధవ హెమ్లెటుగాడెకడు? ఈ ముండా ఊగుడు ఒకటి!" లోపాముద్ర కదన కుతూహల రాగం పాడుతూ సపరివారంగా మెరుపులా వచ్చింది అక్కడకు.

"వ్వేరీజ్ రామదాస్? వ్వేరీజ్ హి" అగ్నివర్షం కురిపిస్తోంది. రామదాసు స్టాఫ్‌తో సహా పరుగున వచ్చి, పట్టిన చమటను తుడుచుకుంటూ "చెల్లెమ్మగారూ! ఏంకావాలి" అన్నాడు.

"నో చెల్లెమ్మా అండ్ పిల్లెమ్మా... వచ్చిన పెళ్ళి వారికి మర్యాదగా భోజనం పెట్టడానికయినా మీకు శక్తిలేదా? ఎంత మంది ఎంత సేపయి భోజనం కోసం నిలబడి వున్నారో చూశారా? ఇది మాకు డేమ్ ఇన్‌సల్టు!" అంది పళ్ళు పటపట లాడిస్తూ.

ఇంతలో ధర్మారావు సంగతి తెలిసి అక్కడికి హుటాహుటి వచ్చేసాడు. ఎగురుతూన్న లోపాముద్రకు, ఒణుకుతున్న రామదాసుని చూసేడు "ఒరేయి దాసూ! భోజనానికోసం నుంచున్న జనాన్ని చూసేవా?" అన్నాడు కనుబొమలు మీదికెత్తి.

"చూసా, చూసా... ఇప్పటికి వెయ్యిమంది లేచేరు... ఆ బేచీలో మరో వంద మంది తింటున్నారు... ఇప్పుడే మరో రెండొందల మంది వచ్చి అక్కడ నుంచున్నారు... వాళ్ళకీ భోజనం పెట్టాలి... తింటున్న ఆ బాచీ లేవగానే వాళ్ళకూ పెట్టిస్తా... స్వీట్సు, హాట్సు అన్నీ మరో అయిదొందల మందికి కూడా దర్జాగా సరిపోతాయి— ఒక్క పది నిముషాలు ఆగమని మీ వాళ్ళకి చెప్పి నా గౌరవం కాపాడాలిరా బ్రదర్... వంట అంతా రెడీగానే ఉన్నది" అని రెండు చేతులూ జోడించేదు రామదాసు.

"మాటాడితే రెండు చేతులూ జోడించటం ఒకటి బాగా తెలును... పెట్టలేనని చెప్పండి —

మావాళ్ళనందర్నీ కార్లమీద హోటల్‌కి పంపి డిన్నరు ఏర్పాటు చేయిస్తా... నేను తలెత్తుకో లేకపోతున్నా..." అంది.

రివాల్వరు తూటాల్లా గుండెను గాయపర్చేయి ఆ మాటలు.

"అమ్మా, అమ్మా! అంతంత మాటలనకండి... ఇంకా అయిదు వందలకు సరిపోయే వంట రడీగా ఉన్నదమ్మా... హోటలు ప్రసక్తి తీసుకురావడం ధర్మంగా లేదు తల్లీ" అన్నాడు దీనంగా. ధర్మారావుకి క్షణంలో అంతా అర్థమయింది...

భార్యను శాంతపరుస్తూ "దాసు చేయించిన వంట ఇంకా అయిదొందలమందికి సరిపోతుంది. ఆ బేచీ అవగానే మనవాళ్ళకి ఎరేంజ్ చేస్తాడు. నీవు ఇన్‌సల్టు ఫీలవటానికి కారణం లేదు లోపాముద్రా... ఎక్సయిటు అవకూడదు ప్రతీదానికి... హోటలుకు పంపుతానంటున్నావు. నాలుగు రోజుల నుండి ఆ హోటల్సు అన్నీ స్ట్రయికులో ఉన్నాయి. కాఫీ, టిఫెన్లు కానీ, భోజనాలుకాని దొరక్క జనం గోలెట్టేస్తున్నారు. అలా భోజనం దొరకని పై జనం కూడా ఎందరో పెళ్ళి వారితో దొంగచాటున దూరి విందు భోజనం చేసి జారు కొంటున్నారు... తెల్సా" అన్నాడు ధర్మారావు.

"అయితే వచ్చినట్టూ నోరు మూసుకోమంటారా?" అన్నది మండిపోతూ

"ఏవీ చేయొద్దు... కావ్‌గా పదినిముషాలుంటే అందరికీ భోజనం రెడీ అవుతుంది. చూడూ, మైడియర్... ఇది పెళ్ళి.. అనేక లోటు పాట్లు సంభవిస్తాయి. కస్సు బుస్సులాడకూడదు. ఒకరి కొకరం అర్థం చేసుకొని, సహకరించికొని పెళ్ళి గ్రాండుగా అయేటట్టు చూడాలి. కాని కలబడే అవకాశం కోసం ఎదురు చూడకూడదు... నువ్వు అలాంటి వ్యక్తివి కావని నాకు తెల్సులే..." అంటూండగా రామదాసు పరుగున వచ్చి "డిన్నర్ రెడీరా బ్రదర్..." అన్నాడు.

"వెల్... మైడియర్... మనవాళ్ళందర్నీ తీసుకెళ్ళు, ఆలస్యం అమృతం విషం" అన్నాడు ధర్మారావు లోపాముద్రతో.

"ధర్మారావు నిజంగా దేవుడే" అని చేతులెత్తాడు రామదాసు.

**

# ఆంధ్రభూమిలో కథలు ముందుగానే చదివే అవకాశం!

## పాఠకులకు విజ్ఞప్తి

ఆంధ్రభూమి సచిత్ర వార పత్రిక ప్రారంభం నుంచి పాఠకుల అభిప్రాయా లకు ఇస్తున్న ప్రాముఖ్యత అందరికీ తెలిసిందే.

పాఠకులకు కొత్తగా ఇప్పుడు ఒక ఆకర్షణీయమైన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నాము. కథలు చదవడంలో ఆసక్తి వున్న పాఠకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.

**ఆంధ్రభూమి కార్యాలయానికి రోజూ ఎన్నో కథలు వస్తూ వుంటాయి. ఈ కథల నన్నింటినీ పరిశీలించి ఎన్నిక చేసే అవకాశాన్ని పాఠకులకే ఇవ్వాలని సంకల్పించా ము. ఈ ఎన్నికలో స్త్రీ,పురుషులు ఎవరయినా పాల్గొనవచ్చు.**

కథలు చదవడానికి మీకు వుండాల్సిన యోగ్యతల్లా ఆసక్తి. అంతే! ఎడిటర్ పర్యవేక్షణ ఎలాగూ వుంటుంది గనక, కథలు సెలెక్ట్ చెయ్యడం కూడా తేలికే!

**హైదరాబాదులోని పాఠకులే కాదు, ఏ ప్రాంతం వారయినా ఈ ఎన్నికలో పాల్గొనవచ్చు. పొరుగూరు నుంచి వచ్చేవారికి దారి ఖర్చులు మేమే భరిస్తూ వసతి సౌకర్యాలు ఏర్పాటు చేస్తాము.**

మీ అభిమాన పత్రిక ఆంధ్రభూమిలో కథలు ఎన్నిక చెయ్యాలనే సరదా మీకుంటే మేము పిలిచినప్పుడు రావలసి వుంటుంది.

మీ అంగీకారాన్ని తెలియచేస్తూ పాస్‌పోర్ట్ సైజు ఫోటో జతచేసి వివరాలు, అడ్రసు రాసి వెంటనే పంపించండి.

కవరుమీద అడ్రసు ఎడిటర్, స్టోరీ డిపార్ట్‌మెంట్,
ఆంధ్రభూమి సచిత్ర వార పత్రిక
36, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్ 500 003 అని వ్రాయండి.